తీరని రుణం... రైతుల రణం

- రోడ్డుపై బయ్యారం రైతుల బైఠాయింపు

రుణమాఫీ కాలేదంటూ మంగళవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారంలోని జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు, కాంగ్రెస్ నాయకులు

- నుస్రుల్లాబాద్‌లో రైతుల రాస్తారోకో



కామారెడ్డి జిల్లా నుస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని బోధన్-బాన్సువాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

- జనగామ కలెక్టరేట్ ఎదుట అన్నదాతల జంగ్

రూ.2 లక్షల రుణమాఫీ చేసి, కొత్త రుణాలను వెంటనే మంజూరు చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, రైతులు

- ములుగు గ్రీవెన్స్ సెల్‌లో రైతుల రద్దీ

ములుగు జిల్లా కేంద్రంలోని రైతు గ్రీవెన్స్ సెల్ వద్ద జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అన్నదాతలు. అధికారుల సూచనల మేరకు వివిధ పత్రాలను జతచేస్తూ దరఖాస్తు ఫారాలను అందజేశారు.

- రుణమాఫీ కోసం రైతుగోస

ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్బీఐలోని ఫీల్డ్ ఆఫీసర్ కౌంటర్ వద్ద క్యూకట్టిన రుణాలు మాఫీ కాని రైతులు

- ఆదిలాబాద్ గిరిజన రైతుల ఆరాటం

రుణమాఫీ కోసం దరఖాస్తులు చేసేందుకు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రానికి నడిచి వెళ్తున్న గిరిజన రైతులు

- కల్వకుర్తిలో ఏడీఏకు రైతుల వినతి

కల్వకుర్తి ఏడీఏ కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన రైతులు తమకు రుణమాఫీ ఎందుకు కాలేదంటూ నిలదీశారు. అనంతరం అధికారికి వినతిపత్రం అందజేశారు.

- ఇంట్లోనే ఆమరణ దీక్ష

జగిత్యాల జిల్లా రాఘవపేటలోని తన ఇంట్లోనే ఆమరణ దీక్షకు దిగిన రైతు సోమ శ్రీనివాస్

- ములుగు జిల్లా కేంద్రలో..

ములుగులోని డీఏవో కార్యాలయానికి గేటు వేసి ఉండటంతో బయట నుంచి తన లోన్ మాఫీ గురించి వాకబు చేస్తున్న ఓ రైతు

రుణమాఫీ కోసం బీఆర్ఎస్ రణం

- 22న మండల కేంద్రాల్లో ధర్నా
- పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు
- ఆంక్షల్లేకుండా మాఫీ చేయాలని డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. అడ్డగోలు ఆంక్షలతో రుణమాఫీ కాక అయోమయంలో ఉన్న రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలిచేందుకు కార్యాచరణ ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల 22న రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా చేపట్టాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. రూ.2 లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని ముఖ్యమంత్రి చెప్పుంటే, ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని, కార్యక్రమం కొనసాగుతుందని మంత్రులు చెప్తున్న వైనాన్ని ఆయన ఎండగట్టారు. ఎవరికి తోచిన రీతిలో వారు మాట్లాడుతూ రైతులను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింపజేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ స్పష్టంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని, ఆ తర్వాత రూ.31 వేల కోట్లకే మంత్రివర్గ సమావేశం అనుమతిచ్చిందని చెప్పారని తెలిపారు. బడ్జెట్లో మాత్రం రూ.26 వేల కోట్లకు ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం రూ.18 వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం రైతులను నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ధి చేకూరలేదని క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి కారణంగా లక్షలాది మంది రైతులు రోజూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అయ్యే వరకు బీఆర్ఎస్ వారికి అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ తెలిపారు.

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలో రైతు ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రైతుల ఉసురు తగులుతది

- మాఫీ చేసినమని సర్కారు సంబురాలు
- రుణం మాఫీ కాలేదని అన్నదాతల గగ్గోలు
- పుస్తెలతాళ్లు కుదువబెట్టి లోన్లు కడుతుండ్రు
- రైతుల ధర్నాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఆగస్టు 20: 'మాయమాటలతో గెలిచిన రేవంత్‌రెడ్డి రుణమాఫీ విషయంలో అంకెల గారడీ చేసి మాఫీ పూర్తయిందని సంబురాలు చేసుకుంటుండ్రు. తీరా సగం మందికి కూడా రుణమాఫీ కాక రైతులు గోస పడుతుండ్రు. రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుండ్రు. వ్యవసాయ పనులు వదిలి చేతుల్లో కాగితాలు పట్టుకుని బ్యాంకుల చుట్టూ తిరుగుతుండ్రు. ఎంత అప్పు ఉన్నా రూ.2 లక్షలే మాఫీ అయితది. మిగితావి కడితేనే మాఫీ వర్తిస్తుందని బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తే పుస్తెల తాళ్లు అమ్మి రైతులు లోన్లు కడుతుండ్రు. బ్యాంకులు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. ఈ ప్రభుత్వానికి అన్నదాతల ఉసురు తగులుతది' అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలో బ్యాంకు ఎదుట రైతులు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి పాల్గొని మాట్లాడారు. రుణమాఫీపై వాయిదాల మీద వాయిదాలు పెట్టడంతో రైతులంతా ఎదురుచూస్తున్నారని, బ్యాంకుల్లో అప్పులకు వడ్డీ తడిసి మోపెడవుతున్నదని చెప్పారు. రుణమాఫీ ఎగ్గొట్టాలని ఈ ప్రభుత్వం రైతులతో చెలగాట మాడుతున్నదని విమర్శించారు. రుణమాఫీ పూర్తి చేశామని రేవంత్‌రెడ్డి ఖమ్మంలో సంబురాలు చేసుకున్నారని, మాఫీ మరికొందరికి చేయాల్సి ఉందని మంత్రులు అంటున్నారని, ఇందులో ఎవరిని నమ్మాలో తెలియడం లేదని దుయ్యబట్టారు. రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు ప్రభుత్వాన్ని విదలిపెట్టేది లేదని, రైతులంతా బీఆర్ఎస్‌తో కలిసి రావాలని స్పష్టంచేశారు.

తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి. చిత్రంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి

మాఫీలో పగటిదొంగ కాంగ్రెస్

- రుణం తీరిందని సీఎం డ్యాన్స్
- 17.13 లక్షల మందికి మాఫీ కాలే
- మంత్రి ఉత్తమ్ మాటలే నిదర్శనం
- రేవంత్ రాజీనామా చేయాలి
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగటిదొంగలా దొరికిపోయిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. రైతుల ఆగ్రహానికి దిగొచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు ఇంకా 17.13 లక్షల మందికి రుణమాఫీ కాలేదని వెల్లడించినట్టు చెప్పారు. రుణమాఫీ మొత్తం అయిపోయిందని డ్యాన్స్ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడేం చెప్తారని నిలదీశారు. 'సీఎం చెప్పింది అబద్ధమని ఉత్తమ్ మాటలతో తేలిపోయింది.. ముక్కు నేలకు రాసి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా? చెంపలు వేసుకుంటావా?' అని నిలదీశారు. తెలంగాణభవన్‌లో మంగళవారం మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిశోర్ కుమార్, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. రుణమాఫీలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని విమర్శించారు. బ్యాంకర్ల లెక్క ప్రకారం.. 50 లక్షల మంది కిపైగా రైతుల రూ.2 లక్షల రుణాలు రూ.49 వేల కోట్ల వరకు ఉన్నాయని తెలిపారు. 'ఆగస్టు 15లోగా వివరాలు సరిగ్గా ఉన్న 22.37 లక్ష మంది రైతుల రుణాలు మాఫీ చేశాం. ఆధార్ నంబర్లలో తేడాలు ఉన్న 1.20 లక్షలు, బ్యాంకు, ఆధార్‌కార్డుల్లో పేర్లలో తేడాలున్న 1.6 లక్షలు, బ్యాంకులు ఇచ్చిన వివరాల్లో తప్పులు ఉన్న 1.5 లక్షలు, రేషన్‌కార్డులేనివారు 4.83 లక్షల మంది రైతులతోపాటు రూ.2 లక్షలకు మించి రుణం పొందిన మరో 8 లక్షల మంది.. ఇలా మొత్తం 17.13 లక్షలు మంది రైతులను రుణమాఫీ జరుగలేదు' అని మంత్రి ఉత్తమ్ చెప్పినట్టు గుర్తుచేశారు. మరి ఇప్పుడు ముక్కు నేలకు రాయాల్సింది ఎవరని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సెక్రటేరియట్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం తొలగించి, ప్రజల అభిప్రాయం మేరకు అక్కడ విగ్రహం పెడతామని చెప్పారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలన్న తమ డిమాండ్‌పై సీఎం రేవంత్ జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

'డీఎస్సీ'పై సర్కారు ఆరా!

మొదటిపేజీ తరువాయి...

తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలిసింది. అయితే పేపర్ లీక్ వార్తలపై పాఠశాల విద్యాశాఖ ఒక ప్రకటనలో వివరణ ఇచ్చింది. విద్యాశాఖ విడుదల చేసిన డీఎస్సీ ప్రాథమిక 'కీ'పై భారీగా అభ్యంతరాలు రావడం గమనార్హం. ప్రాథమిక 'కీ'ని సవాల్ చేస్తూ అనేక మంది అభ్యంతరాలను సమర్పించారు. దాదాపు 28,500 అభ్యంతరాలు వచ్చినట్టు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. జూలై 18 నుంచి ఆగస్టు 13 వరకు నిర్వహించిన డీఎస్సీ పరీక్షల ప్రాథమిక కీలను ఈ నెల 13న విద్యాశాఖ విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు ఈ నెల 20 వరకు గడువును ఇచ్చారు. ఈ గడువు మంగళవారం సాయంత్రంతో ముగిసింది. ఈ నెలాఖరులో ఫైనల్‌కీని విడుదల చేసే అవకాశం ఉన్నది.

ర్యాంకులు, ఫలితాలను ప్రభావితం చేయదు: ఈవీ నర్సింహారెడ్డి

డీఎస్సీ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించామని, ఎక్కడా పేపర్ లీక్ అనే ప్రశ్నే ఉత్పన్నంకాదని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్జీటీ పరీక్షలో 160 ప్రశ్నలు ఉండగా ఒక్కో ప్రశ్నపత్రంలో 8 వేర్వేరు విభాగాలు ఉంటాయని, మొత్తం 7 సెషన్లకు 14 సెట్ల ప్రశ్నపత్రాలను తయారు చేశామని తెలిపారు. జూలై 19న మొదటి సెషన్ ప్రశ్నపత్రంలోని సోషల్ స్టడీస్ సబ్జెక్టుకు సంబంధించిన 18 ప్రశ్నలు.. 23న రెండో సెషన్‌లోనూ పునరావృతమయ్యాయని అంగీకరించారు. 19న ఆరు జిల్లాలు, 23న మరో 6 జిల్లాల వారికి పరీక్షలు నిర్వహించామని, ఒక సెషన్‌లో ఒక జిల్లా వారికి మాత్రమే పరీక్షలను నిర్వహించడం వల్ల, ఇది ఏ విధంగానూ అభ్యర్థుల ర్యాంకులను, ఫలితాలను ప్రభావితం చేయదని తెలిపారు. దీనిపై అభ్యర్థులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన కోరారు.

ప్రైవేటు టీచర్లకు రక్షణ చట్టం రావాలి

- ప్రభుత్వ నియామకాల్లో 25% వెయిటేజీ ఇవ్వాలి
- సెప్టెంబర్ 5న ప్రైవేట్ టీచర్లనూ సత్కరించాలి
- ఆత్మాభిమానాన్ని దెబ్బ తీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఖైరతాబాద్, ఆగస్టు 20: ప్రైవేటు ఉపాధ్యాయులు, ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కోరారు. అప్పుడే కోర్టుల్లో తమ హక్కుల కోసం పోరాడవచ్చని చెప్పారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ అధ్యక్షతన 'విద్యాభివృద్ధి-ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర' అన్న అంశంపై మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. అనేక ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలు కల్పించడంలేదని, అలాంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ టీచర్ల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి దురహంకార పూరితమైన వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో ఎనిమిది నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, దీనిపై పోరాటం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ నియామకాల్లో ప్రైవేట్ టీచర్లకు 25 శాతం వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 5న ప్రభుత్వ ఉపాధ్యాయులకే కాదు, ప్రైవేట్ ఉపాధ్యాయులనూ సత్కరించాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి: ఈటల

ప్రైవేట్ టీచర్లపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని, సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఆచీతూచి మాట్లాడాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ఏడాదిలో 12 నెలలు సరిగా వేతనాలు అందక ప్రైవేట్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వానికి చేతనైతే వారికి 12 నెలలు వేతనాలు ఇప్పించాలని సూచించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
ఇ-టెండరు ప్రకటన నం. 19-2024
తేది: 19-08-2024
భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ సీనియర్ డివిజినల్ ఇంజినీర్/ కోఆర్డినేషన్/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.
ముగింపు తేది మరియు సమయం: 12-09-2024న 15.00 గం. వరకు.
క్ర.సం.01, టెండరు నం. Engg-GTL-West-1685, పని వివరణ: గుంతకల్ డివిజన్: జోనల్ పీస్ వర్క్ కాంట్రాక్ట్-CRS కాలనీలు మరియు అన్ని సర్వీస్ బిల్డింగ్స్, వెల్ఫేర్ బిల్డింగ్స్ మరియు ఇతర బిల్డింగ్స్‌తో సహా వర్క్ షాప్ అవుట్‌సైడ్-జోన్-CRS/TPTYలో 01.07.2024 నుండి 30.06.2025 వరకు గల కాలానికి పనుల అమలు. ప్రకటిత విలువ: రూ. 9625000.00, బయానా: రూ. 192500.00.
క్ర.సం.02, టెండరు నం. Engg-GTL-West-1686, పని వివరణ: గుంతకల్ డివిజన్: జోనల్ పీస్ వర్క్ కాంట్రాక్ట్-జోన్‌లో 01-07-2024 నుండి 30-06-2025 వరకు గల కాలానికి పనుల అమలు- వర్క్ షాప్ లోపల CRS/TPTY వద్ద Dy.CMM/స్టోర్స్‌తో సహా కారేజ్ రిపేర్ షాప్ నిర్వహణ. ప్రకటిత విలువ: రూ. 12500000.00, బయానా: రూ. 212500.00.
ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.
డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు/ గుంతకల్
A1074
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
బరోడా భవన్, నెం.2/48/BOB/91/13/P, ఉర్దు యూనివర్సిటీ రోడ్డు, టెలికామ్ నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032.
ఫోన్: 040- 20205873, 20205806
టెండర్ నోటీసు
బ్యాంక్ ఆఫ్ బరోడా, హైదరాబాద్, గచ్చిబౌలిలోని బ్యాంక్ కార్యాలయ భవనం కోసం ప్రాంగణాలు మరియు సౌకర్యాల నిర్వహణ సేవల కోసం కాంట్రాక్టర్‌ను ఎంపిక చేయడానికి రెండు బిడ్స్ విధానంలో సీల్డ్ టెండర్‌లను ఆహ్వానించడమైనది. అంచనా వ్యయం: రూ.455 లక్షలు (GST మినహాయించి). బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 11-09-2024, మధ్యాహ్నం 03.00 గంటల వరకు. మరిన్ని వివరాల కోసం దయచేసి మా బ్యాంక్ వెబ్‌సైట్: www.bankofbaroda.in/tenders/zonal-regional-officesను సందర్శించండి. టెండర్‌లో మార్పులతో సహా ఏదైనా అనుబంధం / సవరణలు బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే తెలియజేయబడతాయి.
ప్రదేశము : హైదరాబాద్
తేది : 21-08-2024
సం/- జనరల్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బరోడా భవన్, గచ్చిబౌలి, హైదరాబాద్.

MSME-TOOL ROOM, HYDERABAD
(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)
(A Government of India Society, Ministry of MSME)
Balanagar 'X' Roads, Hyderabad-500037 (TS) INDIA.
Notification No. CITD/Trg./August/24 Date: 09th August, 2024
WALK-IN INTERVIEW
CITD intends to engage suitable candidates in the following posts which are purely on consolidate payment and on contractual basis initially for a period of 11 months, which will be renewed from time to time on performance review of the candidate and need of the institute.

S.No.	Post	Date of Interview
1	Administrative Assistant	22nd August, 2024
2	Faculty for Electronics Engineering	24th August, 2024
3	Faculty for Computer Science & Engineering	
4	Administrative Officer (Training)	31st August, 2024
5	Conventional and CNC M/C Instructor	
6	Personal Assistant	

For detailed notification: Visit the link "Walk-in Interview - August, 2024" on our website www.citdindia.org
Sd/-
PRINCIPAL DIRECTOR